క్లుప్తంగా

ఇంటింటా సోదాలు



ఏటూరునాగారం: మండల కేంద్రంలోని ఐటీడీఏ నుంచి బస్టాండ్ వరకు ఎస్సై గుర్రం కృష్ణ ప్రసాద్ సీఆర్పీఎఫ్ సిబ్బందితో ఇంటింటా సోదాలను చేపట్టారు. ఇంటి యజమానుల వివరాలు, షాపుల వివరాలను నమోదు చేసుకున్నారు. కేటీఆర్ రోడ్ షో ఉండడంతో ఆ ప్రాంతాన్ని పోలీసుల చేతిల్లోకి తీసుకున్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లు చేస్తున్నారు. మావోయిస్టుల యాక్షన్ టీం సంచరిస్తుండడంతో పోలీసులు ముందస్తుగా తనిఖీలను చేపడుతున్నారు.

గుడుంబా స్వాధీనం



టేకుమట్ల: గుడుంబాను స్వాధీనం చేసుకుని, నిందితుడిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై గట్ల సుధాకర్ ఆదివారం తెలిపారు. ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం.. వెలిశాల శివారులో పోలీసులు పెట్రోలింగ్ చేస్తుండగా చిట్యాల మండలం అందుకుతండాకు చెందిన అజ్మీరా జయపాల్ వద్ద 5లీటర్ల గుడుంబాను లభించినట్లు తెలిపారు. గుడుంబాను స్వాధీనం చేసుకుని, అతడిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై వెల్లడించారు. తనిఖీల్లో ఏఎస్సై అమరేందర్‌రెడ్డి, కానిస్టేబుల్ మహేందర్ తదితరులు ఉన్నారు.

ఆర్థిక సాయం



టేకుమట్ల: మండలంలోని గర్మిళ్లపల్లి గ్రామానికి చెందిన కందుల శ్రీనివాస్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. దీంతో బాధిత కుటుంబాన్ని గ్రామస్తులు ఆదివారం పరామర్శించి, రూ.15వేల ఆర్థిక సాయం అందజేశారు. సాయం అందించిన వారిలో స్థానిక సర్పంచ్ నల్లబెల్లి రవీందర్, ఎంపీటీసీ ఏనుగు లచ్చిరెడ్డి, పుప్పాల రాజు, విజేందర్, దిలీప్‌రెడ్డి, భాస్కర్, దేవేందర్, మొండయ్య, రాజు, కుమారస్వామి, సదయ్య, శ్రీకాంత్, రవి, మల్లేష్, తదితరులు పాల్గొన్నారు.

బీఎస్పీ నాయకుల ప్రచారం

మల్హర్: మండలంలోని కొయ్యూరు, వల్లెకుంట, పీవీనగర్, మల్లారం, చిన్నతూండ్ల, పెద్ద తూండ్ల గ్రామంలో బీఎస్పీ పార్టీ మంథని నియోజక వర్గ ఎమ్మెల్యే అభ్యర్థి చల్లా నారాయణరెడ్డి ఆదివారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వాడవాడల తిరుగుతూ.. బ్యాలెట్ బాక్స్‌లోని సీరియల్ నంబర్ 1లోని ఏనుగు గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. అనంతరం 120 మందికి పైగా మహిళలు, యువకులు బీఎస్పీలో చేరగా వారికి చల్లా నారాయణరెడ్డి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

మాయ మాటలు నమ్మి మోసపోవద్దు

- బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే వెంకటరమణారెడ్డి



భూపాలపల్లి రూరల్: ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న ఎమ్మెల్యే వెంకటరమణారెడ్డి

భూపాలపల్లి రూరల్: ప్రతిపక్ష నాయకుల మాయ మాటాలు నమ్మి మోసపోవద్దని బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే వెంకటరమణారెడ్డి అన్నారు. ఆదివారం భూపాలపల్లి మండలంలోని నేరేడుపల్లి, వజినపల్లి గ్రామాలతో పాటు, రాత్రి మున్సిపల్ పరిధిలోని కాసీంపల్లి, కారల్ మార్క్స్ కాలనీ, టీటూ క్వార్టర్స్‌లో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధిపై ప్రజలు ఆలోచించి అభివృద్ధిపై చర్చించి నవంబర్ 30 జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటేసి గెలిపించాలని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. ఎన్నో పోరాటాల నడుమ ప్రత్యేక రాష్ట్రంగా ఏర్పడిన తెలంగాణ రాష్ట్రం బీఆర్ఎస్ కేసీఆర్ పాలనలో దేశంలో ఎక్కడ లేని విధంగా అభివృద్ధి చెందిందన్నారు. రైతులకు రైతు బంధు, రైతు బీమా, ఉచితంగా 24గంటల విద్యుత్, ఎరువులు అందుబాటులో ఉంచడం జరుగుతుందన్నారు. కార్పొరేట్ స్థాయి పాఠశాలకు దీటుగా విద్య, ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకునే ప్రతి విద్యార్థికి ఉచితంగా దుస్తులు పంపిణీ చేసిన ఏకైకా ప్రభుత్వం తెలంగాణ ప్రభుత్వమని పేర్కొన్నారు. ఈ ప్రచార కార్యక్రమంలో పార్టీ నాయకులు ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

చిట్యాల: సీఎం కేసీఆర్ హయాంలో జరిగిన అభివృద్ధిని చూసి ప్రజలు బీఆర్ఎస్‌ను ఆదరించాలని ఎమ్మెల్యే అభ్యర్థి గండ్ర వెంకటరమణారెడ్డి కుమార్తె ప్రియాంకరెడ్డి, కోడలు వైశాలిరెడ్డి కోరారు. ఆదివారం మండల కేంద్రంలో స్థానిక నాయకులతో కలిసి ఇంటింటి ప్రచారం చేపట్టారు. అనంతరం వారు మాట్లాడుతూ.. భూపాలపల్లిని అన్ని విధాలుగా అభివృద్ధి చేసిన ఘనత గండ్ర వెంకటరమణారెడ్డి దక్కుతుందన్నారు. మడికొండ రవీందర్ రావు, ఎంపీటీసీ కట్కూరి పద్మ, గుర్రపు తిరుపతిగౌడ్, రమణాచారి, బుర్ర శ్రీధర్,తౌటం నవీన్, కొత్తూరి రాజిరెడ్డి, పాండ్రాల స్వామి, చింతల రమేష్, కట్కూరి నరేందర్, చిదిరాల సరోజన, వీణవంక శ్రీదేవి, తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే గండ్ర హయాంలోనే అభివృద్ధి

శాయంపేట: భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణా రెడ్డి హయంలోనే శాయంపేట మండలం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందిందని బీఆర్ఎస్ పార్టీ మండల పార్టీ అధ్యక్షుడు గంగుల మనోహర్ రెడ్డి అన్నారు. మండలంలోని కొత్తగట్టు సింగారం గ్రామంలో ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణా రెడ్డి గెలుపు కోరుతూ ఆదివారం బీఆర్ఎస్ నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వివరిస్తూ గండ్ర వెంకటరమణా రెడ్డి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పెంబర్తి సంతోష మల్లేష్, ఉపసర్పంచ్ సతీష్, నాయకులు చెన్నా రమేష్, రాజు, శ్రీను, సునీల్, వినయ్, శరబందం పాల్గొన్నారు.



భూపాలపల్లి రూరల్: మాట్లాడుతున్న ఎమ్మెల్యే



చిట్యాల: ప్రచారంలో ప్రియాంకరెడ్డి, వైశాలిరెడ్డి



శాయంపేట: ప్రచారం చేస్తున్న నాయకులు

ఘనంగా రాజ్యాంగ ఆమోద దినోత్సవం



కాటారం: అంబేడ్కర్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న నాయకులు



చిట్యాలలో..

కాటారం: రాజ్యాంగ దినోత్సవ వేడుకలను ఆదివారం మండల కేంద్రంలో బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని ప్రధాన కూడలిలో అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అందరికి సమాన హక్కులు, సమాన అవకాశాలు అనే సిద్ధాంతంతో మన రాజ్యాంగం రూపుదిద్దుకుందని అన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు దుర్కి కుమార్, బహుజన సేన రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ వాసు కె యాదవ్, పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడు నల్లవెల్లి శంకర్, ఇందరపు మల్లయ్య, కోట రాజు, విజయగిరి సమ్మయ్య, తదితరులు పాల్గొన్నారు.

చిట్యాల: భారత రాజ్యాంగం దినోత్సవం పురస్కరించుకుని అంబేడ్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో ఆదివారం మండల కేంద్రంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. సంఘం రాష్ట్ర కమిటీ సభ్యుడు పుల్ల మల్లయ్య మహనీయుడు అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జన్నె యుగందర్, గుర్రపు రాజేందర్, మారపెల్లి మల్లేష్, గురుకుంట్ల కిరణ్, సురేష్, రాజమౌళి, రాజేందర్, సురేష్ పాల్గొన్నారు.

టీఎమ్మార్పీఎస్ ఆవిర్భావ వేడుకలు

మొగుళ్లపల్లి: మండల కేంద్రంలోని బస్టాండ్ ఆవరణంలో టీఎమ్మార్పీఎస్ ఆవిర్భావ వేడుకలు మండల అధ్యక్షుడు బండారి రామస్వామి అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా టీఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు మంగళపల్లి శ్రీనివాస్ మాదిగ హాజరై మాట్లాడారు. ఎమ్మార్పీఎస్ తొమ్మిది సంవత్సరాల నుంచి ఎస్సీ, ఏబీసీడీ వర్గీకరణ కోసం నిరంతరం పోరాడుతుందని ఏబీసీడీ వర్గీకరణ జరిగితేనే మాదిగ, మాదిగ ఉపకులాలకు న్యాయం జరుగుతుందన్నారు. అలాగే భారత రాజ్యాంగ ఆమోద దినోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. రాజ్యాంగాన్ని రచించి దేశంలోని ఉన్నటువంటి అన్ని వర్గాలకు, కులాలకు, మతాలకు, సమాన హక్కులు కల్పించిన గొప్ప మహానుభావుడు అంబేడ్కర్ అన్నారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు దేవునూరి కుమార్, చెక్క శ్రీధర్, శనగరపు శ్రీనివాస్, బండారి సదయ్య, మంగళపల్లి రాజయ్య, మేకల ఓదెలు, బండారి పోశయ్య, బండారి జంపయ్య, తదితరులు పాల్గొన్నారు.



ఆవిర్భావ వేడుకల్లో పాల్గొన్న నాయకులు

ఎన్నికల నిబంధనలు పాటించాలి



టేకుమట్ల: మాట్లాడుతున్న ఎస్సై సుధాకర్



చిట్యాలలో..



కాళేశ్వరంలో..

రేగొండ: ప్రతి ఒక్కరూ ఎన్నికల నిబంధనలు పాటించాలని ఎస్సై శ్రీకాంత్‌రెడ్డి అన్నారు. మండలంలోని తిరుమలగిరి గ్రామంలో ఆదివారం పోలీస్ ఫోర్స్ సిబ్బందితో కవాతు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ.. ఎన్నికలను శాంతియుత వాతావరణంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా భారీ బందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించేందుకు అన్ని రాజకీయ పార్టీలు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది లింగమూర్తి, కిరణ్ సింగ్, ప్రవీణ్ , విజయ్, వివిధ పార్టీల నాయకులు, ప్రజలు తదిదరులు పాల్గొన్నారు.

మండలంలో పోలీస్ కవాతు

టేకుమట్ల: మండలంలోని ద్వారకపేట, బూర్నపల్లి, వెంకట్రావపల్లిలో ఎస్సై గట్ల సుధాకర్ ఆధ్వర్యంలో ఆదివారం సీఆర్‌పీఎఫ్ బలగాలతో పోలీస్ కవాతు నిర్వహించారు. ఓటు వినియోగం, శాంతి భద్రతలపై గ్రామస్తులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ప్రతి ఒక్కరూ శాంతియుతంగా ఓటు హక్కును వినియోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఎస్సై అమరేందర్‌రెడ్డి, కానిస్టేబుళ్లు, సీఆర్‌పీఎఫ్ బలగాలు పాల్గొన్నారు.

మహాముత్తారం: ఎన్నికల సందర్భంగా గ్రామాల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా ఉండేందుకు ముందస్తు చర్యల్లో భాగంగా కాటారం సీఐ రంజిత్‌రావు ఆధ్వర్యంలో సీఆర్పీఎఫ్ పోలీసులతో గ్రామాల్లో ఫ్లాగ్‌మార్చ్ నిర్వహిస్తున్నారు. అందులో భాగంగా ఆదివారం మహాముత్తారం మండలంలోని పెగడపల్లి, బోర్లగూడెం, సింగారం, జీలపల్లి, స్తంబపల్లి, రేగులగూడెం, గ్రామాల్లో సీఆర్పీఎఫ్ బలగాలతో కవాతు నిర్వహించి గ్రామస్తులకు ఓటింగ్‌పై ఎలాంటి భయం లేకుండా ఓటుహక్కును వినియోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మహాముత్తారం ఎస్సై సుధాకర్, సీఆర్పీఎఫ్ బలగాలు పాల్గొన్నారు.

కాళేశ్వరం: అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో మహదేవపూర్ మండలం కాళేశ్వరం, అన్నారం, మెట్‌పల్లి గ్రామాల్లో పోలీసులు కవాతు నిర్వహించారు. ఆదివారం కాటారం డీఎస్పీ రామ్మోహన్‌రెడ్డి పచ్చ జెండా ఊపి ప్రారంభించారు. ఆయా గ్రామాల్లో సీఐ కిరణ్, ఎస్సై లక్ష్మణ్‌రావులు, సీఆర్‌పీఎఫ్, టీఎస్ఎస్‌పీ పోలీసు బలగాలతో రోడ్లపై నడుచుకుంటూ కవాతు చేశారు.

చిట్యాల: మండలంలోని ప్రజలు ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని సీఐ వేణుచందర్ కోరారు. మండలంలోని తిరుమలపురం, జూకల్లు, చల్లగరిగ, ముచినిపర్తి, గుంటూరుపల్లి గ్రామాల్లో కేంద్ర బలగాలతో ఆదివారం ఫ్లాగ్‌మార్చ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 30న జరిగే ఎన్నికల్లో ప్రజలు స్వచ్ఛందంగా ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్సై జంగిలి రమేష్, స్థానిక పోలీసులు, సీఆర్పీఎఫ్ సిబ్బంది పాల్గొన్నారు.

ఇద్దరు 'గండ్ర'లతో ప్రజలకు గండం



చిట్యాల: మాట్లాడుతున్న చందుపట్ల కీర్తిరెడ్డి



ప్రచారంలో పాల్గొన్న నాయకులు

- బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి కీర్తిరెడ్డి

భూపాలపల్లి రూరల్: మున్సిపాలిటీ పరిధిలో 30 వార్డుల్లో బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి చందుపట్ల కీర్తిరెడ్డి కమలం గుర్తుకు ఓటేసి గెలిపించాలని ఆ పార్టీ నాయకులు కోరారు. ఈమేరకు ఆదివారం గడపగడపకు ప్రచారం నిర్వహించారు. 7వ వార్డులోని టిటూ క్వార్టర్స్‌లో వార్డు అధ్యక్షుడు కంబాల రాజయ్య అధ్వర్యంలో బీజేపీ అందిస్తున్న సంక్షేమ పథకాలతో పాటు పార్టీ ప్రకటించిన మేనిఫెస్టోకు సంబంధించిన కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ ప్రచారానికి ముఖ్య అతిథులుగా ఆంధ్రప్రదేశ్ బీజేపీ మహిళా మోర్చా జనరల్ సెక్రెటరీ మాధురి, సురవరం గీతామాధురి, జనరల్ సెక్రెటరీ వైస్ ప్రెసిడెంట్ రోహిణి, మరో జనరల్ సెక్రెటరీ లక్ష్మీప్రసన్న, బూత్ అధ్యక్షుడు రాజు, రాజశేఖర్, కొమురయ్య, రవి, అర్జునబాబు, రవి, రమేష్ పాల్గొన్నారు.

చిట్యాల: నియోజకవర్గ ప్రజలకు బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థులు గండ్ర వెంకటరమణారెడ్డి, గండ్ర సత్యనారాయణరావులతో తీరని గండం ఏర్పడుతుందని బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి చందుపట్ల కీర్తిరెడ్డి విమర్శించారు. ఆదివారం మండలంలోని రామచంద్రపురం, చిట్యాలలో ఇంటింటి ప్రచారం చేసి, కమలం పువ్వు గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించారు. అనంతరం మండల కేంద్రంలో కార్నర్ మీటింగ్‌లో ఆమె మాట్లాడుతూ.. కాంగ్రెస్, బీఆర్ఎస్ పాలనలో రాష్ట్ర ప్రజలు తీరని అన్యాయానికి గురయ్యారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈనెల 30న జరగనున్న ఎన్నికల్లో గెలిపిస్తే చిట్యాల మండల కేంద్రంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల, స్కిల్‌డెవలప్‌మెంట్ సెంటర్‌ను ఏర్పాటు చేపిస్తానని హామీ ఇచ్చారు. కేంద్ర ప్రభుత్వం నిధులతోనే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని స్పష్టం చేశారు. ఇద్దరు గండ్రలలో ఒకరు సంపాదనే ధ్యేయంగా, మరోకరు పదవి ఆశతో ఉన్నారని అన్నారు. మండల అధ్యక్షుడు బుర్ర వెంకటేష్ గౌడ్, రాష్ట్ర నాయకులు నాగపూరి రాజమౌళి, మండల నాయకులు రాజ్‌కుమార్ మైదం శ్రీకాంత్, చెక్క నర్సయ్య, రాజేందర్, తదితరులు పాల్గొన్నారు.

అక్రమ రవాణాకు పాల్పడితే చర్యలు



వాహనం తనిఖీ చేస్తున్న ఎస్సై సుధాకర్

టేకుమట్ల: ఎన్నికల నిబంధనలు విరుద్ధంగా ఎవరైనా మద్యం, నగదును రవాణా చేస్తే కేసులు నమోదు చేస్తామని ఎస్సై గట్ల సుధాకర్ అన్నారు. మండలంలోని రామకిష్టాపూర్(టీ) శివారులో భారత ఎన్నికల కమిషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్టాటిక్ సర్వేలైన్స్ టీంతో కలిసి ఆదివారం వాహనాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పలు వాహనాలను క్షుణ్ణంగా తనిఖీ చేసి, అనుమానిత వ్యక్తుల సమాచారాన్ని సేకరించి వదిలిపెట్టారు. అలాగే వాహన డ్రైవర్లకు బ్రీత్ ఎనలైజర్‌తో పరీక్షించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున ప్రతి ఒక్కరూ ఎన్నికల నియమావళికి కట్టుబడి ఉండాలన్నారు. ఎలాంటి గొడవలకు తావు లేకుండా ప్రశాంతంగా ఉండాలని, అక్రమంగా మద్యం, నగదు రవాణా చేస్తే కేసులు నమోదు చేస్తామన్నారు. ఏఎస్సై అమరేందర్‌రెడ్డి, హెడ్ కానిస్టేబుల్ చంద్రశేఖర్‌గౌడ్, కానిస్టేబుల్ శ్రీధర్, ఏఈఓ రాహుల్ ఉన్నారు.

అభివృద్ధికే ప్రజలు ఓటు వేయాలి

- బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పుట్ట మధు



మాట్లాడుతున్న ఎమ్మెల్యే అభ్యర్థి పుట్ట మధు



పార్టీలోకి ఆహ్వానిస్తున్న పుట్ట మధు

పలిమెల: అభివృద్ధికి ఓటేయాలని మంథని నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి పుట్ట మధు అన్నారు. ఆదివారం మండలంలోని లెంకలగడ్డ, పంకెన, మోదేడు, పలిమెల, కామన్‌పల్లి, ముకునూరు, నీలంపల్లి, దమ్మూరు, బూరుగగూడెం, సర్వాయిపేట గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా పుట్ట మధు మాట్లాడుతూ శ్రీధర్‌బాబు ఎలాంటి అభివృద్ధి చేయకుండా ప్రజలను మోసం చేశారన్నారు. మండలకేంద్రంలోని ఇటీవల అనారోగ్యంతో మృతిచెందిన జనగామ రవి కుటుంబాన్ని పరామర్శించారు. మండల అధ్యక్షుడు జవ్వాజి తిరుపతి, మహదేవ్‌పూర్ మండల అధ్యక్షుడు లింగంపల్లి నాయకులున్నారు.

మంథని: ప్రజలకు అందుబాటులో ఉండి అభివృద్ధికి కృషిచేసే నాయకులను ఆదరిస్తామని, పుట్ట మధుకు తమ మద్దతు ప్రకటిస్తున్నట్లు మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి రాష్ట్ర జాతీయ కార్యదర్శి రేణుకుంట్ల కొమురయ్య మాదిగ అన్నారు. మండలంలోని ఎక్లాస్‌పూర్ ఫంక్షన్ హాల్‌లో మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి రాష్ట్రం నాయకులు సమావేశం నిర్వహించారు.

మధుతోనే మంథని అభివృద్ధి

మంథని అభివృద్ధి మరింత అభివృద్ధి సాధ్యమవుతుందని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు బొల్లం లింగమూర్తి పటేల్ అన్నారు. ప్రెస్‌క్లబ్‌లో సంక్షేమ సంఘం పెద్దపెల్లి జిల్లా అధ్యక్షుడు సుంకరి పోతరాజు ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు.

రాష్ట్రంలో 24గంటల విద్యుత్

గత కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో విద్యుత్ సమస్య ఉండేందని రాష్ట్రంలో 24గంటల నాణ్యమైన విద్యుత్ అందుతుందని ఎన్నికల ఇన్‌చార్జి, ఐడీసీ మాజీ చైర్మన్ ఈద శంకర్‌రెడ్డి అన్నారు. మంథనిలోని రాజగృహాలో ఆయన మాట్లాడారు.

మున్నూరు కాపులపై దాడి సరికాదు

మున్నూరు కాపులపై కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు చేస్తున్న దాడులు హేయమైన చర్య అని ఆ సంఘం నాయకులు అన్నారు. మంథనిలో వారు మాట్లాడారు.

బీఆర్ఎస్‌లో చేరిక

బీజేపీకి చెందిన ముఖ్య నాయకులు బీఆర్ఎస్‌లో చేరారు. బీజేపీ మండల ఇన్‌చార్జి తోట మధూకర్, మండలప్రధాన కార్యదర్శి ఆరె ఓదెలు, శక్తికేంద్ర ఇన్‌చార్జి జెట్టి శంకరయ్య పలువురు బీఆర్ఎస్‌లో చేరగా పుట్ట మధు పార్టీలోకి ఆహ్వానించారు.

మహదేవపూర్‌లో..

మహదేవపూర్: బీఆర్ఎస్ మేనిఫెస్టోతోపాటు తన సొంత మేనిఫెస్టో కూడా అమలు చేస్తానని ఆ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పుట్ట మధు అన్నారు. మండల కేంద్రంలో నిర్వహించిన ఎన్నికల ప్రచార సభలో ఆయన మాట్లాడారు. తాను గెలిస్తే నియోజకవర్గంలోని విద్యార్థుల పైచదువులు, పోటీ పరీక్షలకు హైదరాబాద్‌లో ఉచితహాస్టల్ వసతి కల్పిస్తానన్నారు.

కాంగ్రెస్‌తోనే అన్ని వర్గాలకు మేలు

- మంథని కాంగ్రెస్ అభ్యర్థి, ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్‌బాబు



మాట్లాడుతున్న శ్రీధర్ బాబు



ప్రచారం చేస్తున్న నాయకులు

రామగిరి: కాంగ్రెస్‌తోనే అన్నివర్గాలకు న్యాయం జరుగుతుందని మంథని కాంగ్రెస్ ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్‌బాబు అన్నారు. ఆదివారం మండలంలోని రత్నాపూర్, నాగెపల్లి, నవాబ్‌పేట, బేగంపేట గ్రామాల్లో ప్రచారం నిర్వహించారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో ప్రజలకు చేసిందేమీ లేదన్నారు. ఉమ్మడి కమాన్‌పూర్ మండలంలో జేఎన్టీయూ కళాశాల, కృషి విజ్ఞాన కేంద్రం, హర్టీ కల్చర్ పాలిటెక్నిక్ కళాశాల ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తోట్ల తిరుపతి యాదవ్, జిల్లా ఉపాధ్యక్షుడు తోట చంద్రయ్య, ఎంపీపీ ఆరెల్లి దేవక్క, మండల అధ్యక్షుడు రొడ్డ బాపు, మాజీ జెడ్పీటీసీ గంట వెంకట రమణా రెడ్డి, ఐఎన్టీయూసీ ఆర్జీ–3 డివిజన్ అధ్యక్షుడు కోట రవీందర్ రెడ్డి, నాయకులు ఎల్లె రాంమూర్తి, వేగోలపు శ్రీనివాస్, బొగె లింగయ్య, మట్ట రాజ్‌కుమార్,బోగె ప్రకాశ్ తదితరులు పాల్గొన్నారు.

మంథని: కాంగ్రెస్ పార్టీ అధినేత్రి సోనియా గాంధీ ప్రకటించిన ఆరు గ్యారంటీ పథకాలు ఇంటింటికీ అందిస్తామని మంథని కాంగ్రెస్ అభ్యర్థి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు తెలిపారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆదివారం మండలంలోని బిట్టుపల్లి, గద్దలపల్లి, గోపాల్‌పూర్, చిన్నఓదాల, రచ్చపల్లి గ్రామాల్లో పర్యటించారు. గత ఎన్నికల్లో ఇచ్చిన హామీలను బీఆర్ఎస్ పూర్తిగా విస్మరించిందన్నారు. పదేళ్లుగా రేషన్ కార్డుల్లో పేర్లను కూడా నమోదు చేయలేదన్నారు. అధికారంలోకి రాగానే మూడు పంటలకు రైతులకు విద్యుత్ అందిస్తామని చెప్పారు. నియోజకవర్గంలో మెడికల్ కాలేజి ఏర్పాటు చేయనున్నట్లు శ్రీధర్‌బాబు తెలిపారు. రైతులకు ఉచితంగా కరెంట్ అందించింది కాంగ్రెస్ ప్రభుత్వమే అన్నారు. విద్యుత్ సమస్య తలెత్తకుండా మంచిర్యాల జిల్లా జైపూర్, భూపాలపల్లిలో థర్మల్ పవర్ ప్రాజెక్టులను ఏర్పాటు చేసిందన్నారు.

కాంగ్రెస్ నాయకుల ప్రచారం

మహాముత్తారం: మండలంలోని బోర్లగూడెం, పెగడపల్లి, స్తంభంపల్లి(పీపీ) తదితర గ్రామాల్లో కాంగ్రెస్ నాయకులు ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈవీఎంల ద్వారా ఓటు వేసే విధానంపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో పార్టీ ఎన్నికల క్యాంపెనింగ్ జాయింట్ సెక్రెటరీ ఇనుగొండ వెంకట్‌రెడ్డి, డీసీసీ సెక్రెటరీ భాస్కర్‌రెడ్డి, మాజీ ఎంపీపీ కిషన్‌నాయక్, ధన్‌సింగ్, తదితరులు పాల్గొన్నారు.

ముత్తారం: మాజీ జెడ్పీటీసీ నాగినేని జగన్‌మోహన్ రావు సమక్షంలో ముత్తారానికి చెందిన యూత్ నాయకులు బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లో చేరారు. గ్రామానికి చెందిన పెయ్యల సాయికిరణ్, కలవేన మధూకర్, కాశగాని చందుతో పాటు పలువురు కాంగ్రెస్‌లో చేరారు. ముత్తారంలో ఎస్సీకాలనీకి చెందిన 50మంది మహిళలు కాంగ్రెస్‌లో చేరారు. అనంతరం ఇంటింటా ప్రచారం చేశారు. నాయకులు తూటి రఫీ, బోర్నేని బుచ్చారావు, తాటిపాముల శంకర్, శ్రీనివాస్, రాజయ్య, సంపత్, కోల విజయ్, రామస్వామి తదితరులు పాల్గొన్నారు.